# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

## విశాఖపట్నం కేంద్రం

## జాతీయ వార్తలు

తేదీ: 25-05-2025 సమయం : రాత్రి 8 గం. 30 ని. లు

## ముఖ్యాంశాలు

- ❖ ప్రపంచ వ్యాప్తంగా ఉగ్రవాదంపై పోరాటానికి "ఆపరేషన్ సిందూర్" కొత్త విశ్వాసాన్ని ఇచ్చిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

- ❖ గుజరాత్‌లోని గిర్‌లో సింహాల జనాభా కేవలం 5 సంవత్సరాలలో 674 నుండి 891కి పెరిగిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెల్లడించారు.

- ❖ ఉగ్రవాదం ద్వారా భారత భూభాగాన్ని స్వాధీనం చేసుకోవడానికి పాకిస్థాన్ చేసే ప్రయత్నాలు ఫలించవని ఎంపీ శశి థరూర్ అన్నారు.

- ❖ గుజరాత్, కేరళ, పంజాబ్, పశ్చిమ బెంగాల్ లోని 5 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికల తేదీని భారత ఎన్నికల కమిషన్ ఈ రోజు ప్రకటించింది.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

ప్రపంచ వ్యాప్తంగా ఉగ్రవాదంపై పోరాటానికి ఆపరేషన్ సిందూర్ కొత్త విశ్వాసాన్ని, ఉత్సాహాన్ని ఇచ్చిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈ రోజు ఆకాశవాణి ద్వారా ప్రసారమైన 122వ "మన్ కీ బాత్" సంచికలో ప్రధానమంత్రి మాట్లాడుతూ..... ఆపరేషన్ సిందూర్ సమయంలో సాయుధ దళాలు ప్రదర్శించిన పరాక్రమాన్ని, సరిహద్దు వెంబడి ఉగ్రవాద స్థావరాలను సాయుధ దళాలు నాశనం చేసిన ఖచ్చితత్వాన్ని ప్రశంసించారు. దేశంలోని అనేక నగరాలు, గ్రామాలు చిన్న పట్టణాలలో తిరంగ యాత్రలు నిర్వహించారని పేర్కొన్నారు. దేశ సాయుధ దళాలను గౌరవించేందుకు వేలాది మంది త్రివర్ణ పతాకాన్ని పట్టుకుని బయటకు వచ్చారని నరేంద్రమోదీ వెల్లడిస్తూ...

(వాయిస్ 40 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

బ్రెజిల్‌లో రేపు ప్రారంభమయ్యే బ్రిక్స్ సాంస్కృతిక మంత్రుల సమావేశంలో భారతదేశం పాల్గొంటుంది. కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తారు. పరస్పర అవగాహన, సాంస్కృతిక సహకారాన్ని ప్రోత్సహించడానికి బ్రిక్స్ దేశాలైన బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా నుండి సాంస్కృతిక శాఖా మంత్రులు సమావేశం కానున్నారు. ఈ సంవత్సరం ఉమ్మడి సాంస్కృతిక ప్రాజెక్టులు, సంస్థాగత భాగస్వామ్యాలు బ్రిక్స్ దేశాల వైవిధ్యమైన వారసత్వాన్ని పరిరక్షించే ప్రయత్నాల ద్వారా సంబంధాలను బలోపేతం చేయడంపై దృష్టి సారించాయి. చర్చల సమయంలో సాంస్కృతిక దౌత్యం, వారసత్వ పరిరక్షణ, ప్రజల మధ్య మార్పిడికి భారతదేశ శాశ్వత నిబద్ధతను కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ ప్రముఖంగా ప్రస్తావించనున్నారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

పహల్గామ్‌లోని దారుణమైన ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు, ప్రధాన కార్యాలయాలు లాంచ్‌ప్యాడ్‌లకు భారతదేశం ఎలా ఖచ్చితమైన పద్ధతిలో స్పందించిందో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులు శశి థరూర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం అమెరికా పర్యటనలో స్పష్టం చేసింది. న్యూయార్క్‌లోని కాన్సులేట్‌లో ఈ రోజు జరిగిన సమావేశంలో శశి థరూర్ మాట్లాడుతూ... ఉగ్రవాదం ద్వారా భారత భూభాగాన్ని స్వాధీనం చేసుకోవడానికి పాకిస్థాన్ చేసే ప్రయత్నాలు ఫలించవని అన్నారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

గుజరాత్‌లోని గిర్‌లో సింహాల జనాభా కేవలం 5 సంవత్సరాలలో 674 నుండి 891కి పెరిగిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెల్లడించారు. ఈ రోజు ఆకశవాణి ద్వారా ప్రసారమైన 122వ “మన్ కీ బాత్” సంచికలో ప్రధానమంత్రి మాట్లాడుతూ.... సింహాల గణన తర్వాత తేలిన వాటి సంఖ్య చాలా ప్రోత్సాహకరంగా ఉందని అన్నారు. కొన్ని పాఠశాలల్లో ‘చక్కెర బోర్డులు’ ఏర్పాటు చేయడం గురించి కూడా ప్రధానమంత్రి మాట్లాడారు. పిల్లలకు చక్కెర తీసుకోవడం గురించి అవగాహన కల్పించడానికి CBSE చేసిన ప్రయత్నాన్ని ఆయన ప్రశంసించారు. ఇది పిల్లలలో ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాట్లను పెంపొందించడంలో చాలా సహాయకారిగా ఉంటుందని వెల్లడిస్తూ...

(వాయిస్ 40 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

మాల్దీవుల విదేశాంగ మంత్రి అబ్దుల్లా ఖలీల్ ఈ రోజు నుండి మూడు రోజుల పాటు భారతదేశంలో పర్యటిస్తున్నారు. ఈ సంవత్సరం భారతదేశ పర్యటనకు ఆయన రావడం ఇది మూడో సారి. భారత్ మాల్దీవుల మధ్య ఉన్నత స్థాయి రాజకీయ మార్పిడి కొనసాగింపుగా ఈ పర్యటన ఉండనుంది.

విరామం

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

ఎన్డీయే ప్రభుత్వాలు చేపట్టే పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించారు. ఈ రోజు ఢిల్లీలో ఎన్డీయే ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ప్రధానమంత్రి సామాజిక మధ్యమ వేదికగా సమావేశంలో చర్చించిన అంశాలు వెల్లడించారు. నీటి సంరక్షణ, ఫిర్యాదుల పరిష్కారం, పరిపాలనా ప్రణాళికలను బలోపేతం చేయడం, విద్య, మహిళా సాధికారత, క్రీడలు, తదితర విభిన్న రంగాల్లో చేపడుతున్న ఉత్తమ పద్ధతులను ఆయా రాష్ట్రాలు వివరించడం అద్భుతమనిపించిందని తెలిపారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

ఈరోజు న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జాతీయ ప్రజాస్వామ్య కూటమి ముఖ్యమంత్రుల, ఉప ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సుపరిపాలన అంశాలపై ఒక రోజంతా మేధోమథనం జరిగింది. NDA పాలిత 20 ప్రభుత్వాలకు చెందిన 20 మంది ముఖ్యమంత్రులు, 18 మంది ఉప ముఖ్యమంత్రులు సుపరిపాలన అంశాలపై చర్చించారు. ఎన్డీఏ ప్రభుత్వ తొలి వార్షికోత్సవం, అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్దం పూర్తి తదితర కార్యక్రమాలపై చర్చించారు. ఈ సమావేశంలో రెండు తీర్మానాలు ఆమోదించారు. అనంతరం BJP అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా పాత్రికేయులతో మాట్లాడతూ...

(వాయిస్ 35 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

గుజరాత్, కేరళ, పంజాబ్, పశ్చిమ బెంగాల్ లోని 5 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికల తేదీని భారత ఎన్నికల కమిషన్ ఈ రోజు ప్రకటించింది. ఉపఎన్నికల పోలింగ్ జూన్ 19న నిర్వహించి, జూన్ 23న ఫలితాలు వెల్లడించనున్నామని తెలిపింది. గుజరాత్‌లో 2 అసెంబ్లీ నియోజకవర్గాలు, కేరళ, పశ్చిమబెంగాల్, పంజాబ్‌లో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నికలు జరుగనున్నాయి.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

నేపాల్, భూటాన్ సరిహద్దుల వెంబడి సరిహద్దుల భద్రతా నిర్వహణలో దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటంలో శాస్త్ర సీమా బల్ (SSB) పాత్ర చాలా కీలకమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ అన్నారు. బీహార్‌లోని సుపాల్‌లోని ఆసన్‌పూర్ కుపాహాల్‌లో జరిగిన 8వ బేసిక్ రిక్రూట్ శిక్షణా కోర్సు పాసింగ్ అవుట్ పరేడ్‌లో కేంద్రమంత్రి ప్రసంగించారు. SSB సిబ్బందికి ఆధునీకరణ, వనరులు, మెరుగైన శిక్షణ ఇతర సౌకర్యాలను అందించడంలో కేంద్రం కట్టుబడి ఉందని అన్నారు. శిక్షణ సమయంలో వివిధ విభాగాలలో అత్యుత్తమ ప్రదర్శనలు ప్రదర్శించిన శిక్షణార్థులకు నిత్యానంద రాయ్ ట్రోఫీలను అందజేశారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

నైరుతి రుతుపవనాలు ఈరోజు దేశంలో పలు ప్రాంతాలకు విస్తరించాయి. కర్ణాటకలో నైరుతి రుతుపవనాలు ముందుగానే ప్రవేశించాయి. దాంతో తీరప్రాంత కర్ణాటకలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మంగళూరు, పనంబూర్, కార్వార్లలో గరిష్ట వర్షపాతం నమోదైంది. తీరప్రాంతంలో వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. నేత్రావతి, కుమారధార, ఫాల్గుని నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ముంబైతో పాటు మహారాష్ట్రలోని 9 జిల్లాలకు భారత వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో భాగంగా ఈరోజు ఢిల్లీ వేదికగా సన్ రైజర్స్ హైదరాబాద్, కోల్ కతానైట్ రైడర్స్ జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ జరుగుతోంది. తొలుత బ్యాటింగ్ చేస్తున్న సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు 10 ఓవర్లు పూర్తయ్యే సరికి 1 వికెట్ నష్టానికి 139 పరుగులు చేసింది.

అంతకుముందు... అహ్మదాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టుపై 83 పరుగులతో చెన్నై సూపర్ కింగ్స్ విజయం సాధించింది.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =
= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =